


## అయోధ్యలో మరో కీలక ఘట్టం

గర్భాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠ

శాస్త్రోక్తంగా జలాభిషేకాల నిర్వహణ


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 181 గురువారం | 18 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5






# ఈ ఎంపీ.. మాకొద్దు

- సొంత పార్టీలోనే వ్యతిరేకత
- వరంగల్ పార్లమెంట్ సభ్యుడు పసునూరిపై తిరుగుబాటు
- టికెట్ ఇచ్చినా సహకరించ మంటున్న బీఆర్ఎస్ నేతలు
- కేటీఆర్ సమక్షంలోనే నిరసన గళం

రెండు పర్యాయాలు వరంగల్ (ఎస్సీ) నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు ఎన్నిక కావడంతోపాటు రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక మెజార్టీ సాధించి రికార్డు నెలకొల్పిన పసునూరి దయాకర్‌కు సొంత పార్టీ నుంచే అసమ్మతి సెగలు మొదలయ్యాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సాక్షిగా ఈ ఎంపీ మాకొద్దు అంటూ ముక్త కంఠంతో వ్యతిరేకించడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే మూడోసారి మొండి చెయ్యే అన్న సంకేతాలు వస్తున్న తరుణంలో సొంత పార్టీ క్యాడర్ సైతం ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించడంపై పలు విధాలుగా చెప్పుకొంటున్నారు. ఆయనకు అదృష్టం కలిసి వచ్చి ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించినా సద్వినియోగం చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన ఎప్పుడూ ప్రజలకోసం పనిచేసింది లేదంటున్నారు. 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలతోపాటు సొంత పార్టీకి చెందిన నేతలు సైతం పసునూరిని వ్యతిరేకించడంతో మార్పు అనివార్యంగా భావిస్తున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..




## పార్టీలు మారే చరిత్ర కాదు

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్




## రేపటినుంచి టెక్నోజియాన్-2024

19 నుంచి 21 వరకు నిర్వహణ

నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి

## బాల పురస్కారానికి లక్ష్మీ ప్రియ ఎంపిక

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందజేత

అభినందించిన కలెక్టర్



# ఈ ఎంపీ.. మాకొద్దు




**సొంత పార్టీలోనే వ్యతిరేకత**

**వరంగల్ పార్లమెంట్ సభ్యుడు పసునూరిపై తిరుగుబాటు**

**టికెట్ ఇచ్చినా సహకరించమంటున్న బీఆర్ఎస్ నేతలు**

**కేటీఆర్ సమక్షంలోనే నిరసన గళం**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** వరంగల్ జిల్లా సంగెం మండలంలోని బొల్లికుంట గ్రామంలో పసునూరి కమలమ్మ-ప్రకాశం దంపతులకు 1967 ఆగస్టు 2 న జన్మించిన పసునూరి దయాకర్ కు అదృష్టం కలిసొచ్చింది. రెండు పర్యాయాలు ఎంపీగా విజయం సాధించి ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో అడుగు పెట్టారు. టీఆర్ఎస్ నేత కడియం శ్రీహరి 2014 లో వరంగల్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆయనను డిప్యూటీ సీఎం చేయడంతో ఎంపీ పదవికి రాజీనామా చేయగా 2015లో ఉపఎన్నికలు నిర్వహించారు. అయితే ఈ ఎన్నికల్లో టీఆర్ఎల్ తరుపున పసునూరి దయాకర్ ను బరిలోకి దింపారు. అందరూ అనుకున్నట్టుగానే టీఆర్ఎస్ పార్టీనే లోక్ సభ స్థానాన్ని కైవసం చేసుకుంది. రాష్ట్ర చరిత్రలోనే భారీ మేజారిటీతో పసునూరి విజయం సాధించి రికార్డు సృష్టించారు. పసునూనికి 6,15,403 ఓట్లూ రాగ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సర్వే సత్యనారాయణకు 1,56,315 ఓట్లు, బీజేపీ అభ్యర్థి డాక్టర్ పగిడిపాటి దేవయ్యకు 1,30,178 ఓట్లూ వచ్చాయి. దీంతో కాగా పసునూరి దయాకర్ 4,59,092 ఓట్ల భారీ మేజారిటీతో విజయం సాధించారు. దయాకర్ పేరున నెలకొల్పిన రికార్డు దరిదాపుల్లోకి కూడా రాష్ట్రం నుంచి మరెవరూ రాకపోవడం గమనార్హం. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లోనూ టీఆర్ ఎస్ అభ్యర్థిగా పసునూరి దయాకర్ రెండో సారి విజయం సాధించారు. అయితే బీఆర్ ఎస్ చీఫ్ కేసీఆర్ దయతోనే తనకు ఈ గుర్తింపు లభించిందని దయాకర్ పలుమార్లు ప్రకటించుకున్నారు.



### అభిప్రాయ సేకరణ..

రెండు పర్యాయాలు ఎంపీగా విజయం సాధించిన పసునూరి దయాకర్ పై సొంత పార్టీలోనే వ్యతిరేకత మొదలైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అధ్యక్షతన ఇటీవల హైదరాబాద్ లో వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి, పరకాల, పాలకుర్తి, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గాలకు చెందిన సుమారు రెండు వేల మంది ముఖ్య నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సుమారు ఐదు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. ఇందులో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులనుంచి అభిప్రాయ సేకరణ నిర్వహించారు.

### సొంత పార్టీలోనే వ్యతిరేకత..

త్వరలో జరుగనున్న లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీఆర్ ఎస్ పక్కా ప్లాన్ తో ముందుకు సాగుతోంది. అందులో భాగంగానే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా వరంగల్ పార్లమెంట్ పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ముక్త కంఠంతో పసునూరి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. తిరిగి పార్లమెంట్ సీటు పసునూరికి ఇస్తే ఎలా ఉంటుందంటూ కేటీఆర్ అడుగగానే సభా ప్రాంగణంలోని సభ్యులంతా ఒక్క సారిగా వ్యతిరేకించారు. ఆయనకు టికెట్ కేటాయిస్తే ఓడి పోవడం ఖాయమంటూ ఖరాఖండిగా చెప్పారు. కాదని టికెట్ ఇస్తే ఆయనకు సహకరించేది లేదంటూ తేల్చి చెప్పారు.

### ప్రజలతోనూ అంతంతే..

ప్రజలనుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకతకు పసునూరి దయాకర్ వ్యవహార శైలే కారణమంటున్నారు. రాకరాక వచ్చిన అవకాశాన్ని పసునూరి దయాకర్ సద్వినియోగం చేసుకోలేదన్న విమర్శలున్నాయి. సుమారు తొమ్మిది సంవత్సరాల పాటు ఆయన లోక్ సభ సభ్యుడిగా కొనసాగినా ఇటు నాయకులతో కాని, అటు ప్రజలతో కాని సత్సంబందాలు కలిగి లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం ప్రతి ఏడు వచ్చే నిధులతోనైనా ఏమైనా పనులు చేయించారా అంటే అదీ కూడా లేదంటూ పలువురు వాపోతున్నారు. ఆయనను ఒక రాజకీయ నాయకుడిగానే గుర్తించలేమంటున్నారు. ఆయన సొంత పనులు చేసుకోవడంలోనే తల మునకలయ్యారని పలువరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆయనకు మరో మారు టికెట్ ఇస్తే గంగపాలు అయినట్లేనంటున్నారు.

## పార్టీలు మారే చరిత్ర కాదు

**అసత్య ప్రచారాలు నమ్మొద్దు**

**మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొన్నిరోజులుగా నేను పార్టీ మారుతున్నట్టు వచ్చే అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఅర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ అన్నారు. హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అరూరి రమేష్ మాట్లాడుతూ 2012 లో పీఆర్పీ విలీనం తర్వాత ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. అప్పటినుంచి క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా పార్టీకోసం అనేక కార్యక్రమాలు చేశానని, తన పని తీరును గుర్తించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్గిగా, మూడు సార్లు వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యుడిగా, పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చారన్నారు. ఇచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నియోజకవర్గ అభివృద్ధితోపాటు పార్టీ కార్యక్రమాల్లో అనుక్షణం కష్టపడుతూ పనిచేశానన్నారు. రాజకీయంగా నన్ను ఎదురుకోలేని కొంతమంది దద్దమ్మలు, పిరికిపందలు నాపై లేని పోని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆరూరి రమేష్ మాట మీద నిలబడే వ్యక్తి.. నమ్ముకున్న కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకునే వ్యక్తి.. బీఆర్ఎస్ పార్టీ కోసం అనుక్షణం సైనికుడిలా పని చేసే వ్యక్తి అని స్పష్టం చేశారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎవరిని నిలబెట్టినా జిల్లా అధ్యక్షుడిగా బారీ మెజారిటీతో గెలిపిస్తానన్నారు. కార్యకర్తలు ఎవరు వదంతులను నమ్మవద్దన్నారు. గెలిచినా..ఓడినా నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి, జిల్లాలో బీఅర్ఎస్ పార్టీ బలోపేతానికి కష్ట పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగేశ్వర రావు, సునీల్, జక్కుల రజిత-శ్రీను, పాక్స్ చైర్మన్లు వనం రెడ్డి, హరి కృష్ణ, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు రజిని కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ మల్లా రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, వినోద్, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షుడు శ్రీను, మాజీ కార్పొరేటర్ భిక్షపతి, నాయకులు సుదర్శన్, రాజు, హరీష్, నాగరాజు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూస్ చానెల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రీతి ఆన్ లైన్ మీడియా సొల్యూషన్స్ సంస్థను విజయవంతంగా నిర్వహిస్తున్న డీం బాయ్ టీవీ న్యూస్ చానల్ ఆధ్వర్యంలో ఆకర్షణీయంగా ముద్రించిన 2024 ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను ఆ సంస్థ సీఈవో వేముల సదానందం నేత గురువారం లలిత నర్సింగ్ హోమం సీఎండి డాక్టర్ పోతారం రాజేశ్వరప్రసాద్కి అందజేశారు. సంస్థ ఆర్థికాభివృద్ధికి వ్యాపార ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రముఖ వైద్యులు రాజేశ్వర ప్రసాద్ కు వేముల సదానందం ధన్యవాదాలు తెలిపారు.



## నాణ్యత పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అభివృద్ది పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు ఉంటాయని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా హెచ్చరించారు. నగర పరిధిలోని ఫోర్ట్ రోడ్ ప్రాంతం విద్యానగర్ కాలనీ, బృందావన్ పబ్లిక్ స్కూల్, రంగశాయిపేట లోని శ్రీ సాయి నగర్, నాగేంద్ర నగర్ ఫేజ్-2 ప్రాంతం, కరీమాబాద్ బండి వారి వీధి, ఉర్సు వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రహదారుల బిల్లుల చెల్లింపు కోసం కమిషనర్ గురువారం క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెండర్ నిబంధనలకు లోబడి అభివృద్ధి పనులను చేపట్టాలని, నాణ్యత ప్రమాణాల్లో నిబద్దత లేకుంటే బిల్లులో కోత విధించడం జరుగుతుందన్నారు. కాలనీల్లో పర్యటించే క్రమంలో రంగశాయిపేట ప్రాంతంలో రోడ్డుపై గృహ నిర్మాణ వ్యర్థాలను వేసిన యజమానికి ఫెనాల్టీ విధించాలని, నాగేంద్ర నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనానికి అనుమతి ఉందో లేదో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పొడి చెత్తను కాల్చడానికి వీలులేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఈలు మోజామిల్, హబీబ్ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

## బాల పురస్కారానికి లక్ష్మీ ప్రియ ఎంపిక

**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందజేత**

**అభినందించిన కలెక్టర్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కూచిపూడి నృత్యంలో తన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో నిరూపించుకున్న నగరానికి చెందిన పెండ్యాల లక్ష్మీ ప్రియను 2024 సంవత్సరానికిగాను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలకు ఎంపిక చేశారు. అత్యంత ధైర్యసాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్, టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సంస్కృతి తదితర అంశాలలో ప్రతిభ కనబరచిన బాల బాలికలకు ప్రతి ఏటా భారత ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రధానం చేస్తోంది. కూచిపూడి నృత్యంలో అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా చాటిన లక్ష్మీ ప్రియను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తన వ్యక్తి గత మెయిల్ కు సమాచారం అందినట్లు వెల్లడించారు. 22 జనవరి 2024 న న్యూ ఢిల్లీలో జరిగే పురస్కారాల సభలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోనున్నట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ జిల్లా అధికారి తెలిపారు. కాగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ ఈ సందర్భంగా లక్ష్మీ ప్రియను అభినందించారు.

# మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విచారించాలి

## జిల్లా కలెక్టర్‌కు పాలకవర్గ సభ్యుల ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ పురపాలక సంఘ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులకు, వాటి చెల్లింపులు పొంతన లేకుండా ఉన్నాయని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు గురువారం ఫిర్యాదు చేశారు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ టెండర్ ద్వారా పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా నిధులను దారి మళ్లించి మున్సిపాలిటి పరిధిలో చేయని పనులను చేసినట్లుగా చిత్రీకరించి, మున్సిపాలిటీ నిధులను అక్రమంగా కాజేశారన్నారు. కౌన్సిల్ సమావేశాల్లో ప్రస్తావించకుండా, పాలకవర్గ సభ్యులకు తెలియకుండా ఏటువంటి ఎంబీలు రికార్డు చేయకుండా, ఇష్టానుసారంగా చెక్కులు తయారు చేసి మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించి అవినీతికి పాల్పడి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఉద్యోగుల పేరు పైన కూడా వారి బ్యాంకు ఎకౌంట్ లో అక్రమంగా చెక్కులు రాసి మున్సిపాలిటీ నిధులు పక్కదారి పట్టించారని వివరించారు. డోర్నకల్ మున్సిపాలిటీలో పనిచేసిన శానిటేషన్ డ్రైవ్ పనులకు కూడా డబ్బులు చెల్లించకుండా, పాలకవర్గ సభ్యులను ఇబ్బంది పెడుతూ సంబందిత ఫైలు లేవని సాకుతో దాటు వేస్తూ తప్పించుకుంటున్నారన్నారు. బదిలీపై వెళ్లిన కమిషనర్ సంబంధిత అధికారులకు క్యాష్ బుక్ కూడా హ్యాండ్ ఓవర్ చేయకుండా వెళ్లినట్లుగా తెలిపారు. డోర్నకల్ పురపాలక సంఘంలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సరైన వేతనాలు కూడా ఇవ్వకుండా అందులో కూడా చేతివాటం ప్రదర్శించి వారికి సంబంధించిన ఈపీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను కూడా స్వాహా చేసినట్లుగా తెలియ వచ్చిందన్నారు. ఏమిటంటే జీఎస్టీ చెల్లింపులు చెల్లించకుండా, ఆ నిధులను కూడా స్వాహా చేశారని పురపాలక సంఘ బ్యాంకు ఎకౌంట్లను, ఈపీఎఫ్ అధికారులు గతంలో సీజ్ చేశారని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో అనేక అజెండా అంశాలను ప్రస్తావిస్తూ అనేక కౌన్సిల్ సమావేశం నిర్వహించి చేసిన తీర్మానం కాపీలని పాలకవర్గ సభ్యులకు అందచేయలేదన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి కొనుగోలు చేసిన ఫర్నిచర్, కంప్యూటర్, సానిటేషన్ వాహనాలు, కొనుగోలు చేసిన ఇతర పనిముట్లు తదితర విషయాల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి, 13వ వార్డ్ కౌన్సిలర్ జనార్ధన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రాంభద్రం, అజిత్ మియాలతో పాటు సబ్ కాంట్రాక్టర్, రమేష్, సలీంతో పాటు మరికొందరు కౌన్సిలర్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా నాయకులు బికసాని రామకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా స్థానిక బైపాస్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాది, తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్ అన్నారు. పేదరికం లేని సమాజాన్ని, కులమతాలకు అతీతమైన సమసమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాలన్నారు. రామరాజ్య స్థాపనకు ఎన్టీఆర్ స్ఫూర్తిగా మనందరం ముందుకు కదలాలని సూచించారు. తాళ్లూరి హనుమ, గంగాధర్, పోటు జనార్దన్, మాద శ్రీనివాస్, శేఖర్, సత్యం, కృష్ణయ్య, ఎడమకంటి రమేష్, సుకంరి వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** 22న సప్తదాములో నిర్వహించే శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం గీతా మందిర్, ఆంజనేయస్వామి, నగరంలోని, నగరం చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 300 ఆలయాల్లో వాల్ పోస్టర్లను, కరపత్రాలను, పాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు సాయినారాయణ, మాదాపూర్ సదాశివుడు, త్రిపురనేని గోపీచంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ ట్రస్ట్ తరఫున అయోధ్యలో జరుగుతున్న బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠను దృష్టిలో పెట్టుకొని ప్రతి వారు రామనామ స్మరణతో మొత్తం నగరంతో పాటు జిల్లా మొత్తం పూర్తిగా రామ నామ స్మరణ చేయాలన్నారు. ఈ చారిత్రాత్మకమైన ఘట్టాన్ని విశేషంగా జరుపుకోవాలని, అలాగే ప్రతి ఒక్కరూ దీక్షా వస్త్రాలను ధరించాలని సూచించారు. వెయ్యి జంటలు కూర్చునేలా ఏర్పాటు చేయడం జరిగిందని, పాసులు దొరకని వాళ్లు కూడా ఆలయాలు తరఫున గానీ, విడిగా గాని గురుదామం కొచ్చి తీసుకోవచ్చన్నారు. దీక్ష వస్త్రాలు అంటే పసుపు రంగు చీర, పంచపై కండువాలతో రావాలని సూచించారు. అందరూ కూడా సకాలంలో 9 గంటల కల్లా ప్రాంగణంలో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ కూడలి వద్ద గురువారం ఎన్టీఆర్ విగ్రహానికి అభిమానులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ పండ్లను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని నందమూరి అభిమానులు కేంద్రాన్ని కోరారు.

## కాశీ విశ్వేశ్వరాలయంలో స్వచ్ఛ తీర్థ అభియాన్

### హాజరైన బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛ తీర్థ అభియాన్(మన గుడులను పవిత్రంగా) కార్యక్రమం నేడు కాశిబుగ్గలో గల కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు శుభ్రపరించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 22 వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందువు తమ తమ ప్రాంతంలోని దేవాలయాలను శుభ్రపరచాలని కోరారు. ఈ స్వచ్ఛ తీర్థ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, గడిపెల్లి రాజేశ్వర రావు నాయకులు సిద్దం నరేష్, రత్నం కృష్ణ కిషోర్, మలడి తిరుపతి రెడ్డి, బాన్న ప్రభాకర్, కందిమల మహేష్, విశ్వనాథ్ పూర్ణ చందర్, కోమాకుల నాగరాజు, అల్లి అజయ్, మేడిపెల్లి నాగరాజు, సంగెం శంకర్, పాలకొండ కోటి, సతీష్ కట్టర్, మంద శ్రీను పాల్గొన్నారు.

## జిల్లా క్రీడా పోటీలు సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ లో జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని జనవరి 22 నుంచి 28వరకు క్రీడా పోటీల, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న విద్యార్థులు సదియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతిభ కలిగిన విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు .7995990561. o91 95504 84609 లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లి అరుణ్, గేమ్స్ కన్వీనర్ మారోజు యశ్వంత్, కో కన్వీనర్ ప్రణీత్, జోనల్ ఇన్చార్జి మనోజ్, శ్రావణ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50వేల మంది పైగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టీయూ అనుబంధం)జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు అన్నారు. నేడు తొర్రూరులోని ప్రజా పంథా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రథమ మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ ఉద్యోగులకు, వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 50ని రద్దుచేసి గ్రామపంచాయతీ ఉద్యోగులను, వర్కర్లను పర్మినెంట్ చేయాలని బీకు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12800 గ్రామపంచాయతీలు ఉన్నాయని, రోజుకు 10గంటల శ్రమ చేస్తున్న వేతనాలు పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 పీఆర్సీ ప్రకారం రూ.19,000 జీతం అమలు చేయాలని ఆయన కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 34రోజులు సమ్మె చేసిన కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ద్రోహం చేసిందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వర్గాన్ని, వారి శ్రమను దోచుకోవటానికి ధనికులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నిలదీయటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరారు. ఈనెల 28న నాగర్ కర్నూల్ జిల్లా వనపర్తిలో జరుగు రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు గుండాల సోమ నరసయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బందు రాము, సంతోష్, వీరన్న, వెంకటయ్య, శేఖర్, లక్ష్మి, శాంతమ్మ పాల్గొన్నారు.

# ములుగు అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క




**వరంగల్ వాయిస్, ములుగు :** స్థానిక గ్రామ పంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో గురువారం ములుగు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు పాలక వర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.శ్రీజ హాజరయ్యారు. సన్మాన కార్యక్రమానికి హాజరైన మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ కు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పంచాయతీ పాలక వర్గం స్థానిక సర్పంచ్ నిర్మల హరినాథం ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో ప్రతి కుటుంబంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని అందరూ సహకరించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రం లో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ ను అద్భుత రీతిలో తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేతగా మంత్రి సీతక్క ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా ఉన్నారని కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లో సైతం నేను ఉన్నానని ఎంతో మందికి అండగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. శ్రీజ, సీఈఓ ప్రసూన రాణీ, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డీఎల్పీఓ స్వరూప రాణి, స్థానిక సర్పంచ్ బండారి నిర్మల, ఉప సర్పంచ్ వంగ సుమలత, పంచాయతీ పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

## గొప్ప నాయకుడు ఎన్టీఆర్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ మాట్లాడుతూ ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అని నమ్మిన సిద్ధాంతం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన (9) నెలలలోనే అధికారంలోకి వచ్చిన గొప్ప నాయకుడు, మహానుభావుడు నందమూరి తారకరామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సిరబోయిన రాజు, బర్జరి వీరేశం, అచ్చ లక్ష్మినారాయణ, గుజ్జం సర్సయ్య, పోలెపాక సాయి, కంద్రాతి రాజు, సింగారపు మురళి, తౌటం సంపత్ కుమార్, రాకూర్ రమేష్సింగ్ పాల్గొన్నారు.

## సర్వేంద్రియానం.. నయనం ప్రదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సర్వేంద్రియానం నయనం ప్రదానం అన్న సూక్తిని పాటిస్తూ కంటి పట్ల జాగ్రత్త వహించాలని, ఏమాత్రం కంటి జబ్బులను అశ్రద్ధ చేయకూడదని హనుమకొండ సాయిబాబా మందిర చైర్మన్ మతకు మల్లి హరగోపాల్ శర్మ అన్నారు. గురువారం మల్లికార్జున్ లేజర్ ఆసుపత్రి వారు మందిరంలో నిర్వహించిన ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సుమారు 140మంది భక్తులకు ప్రాథమిక నేత్ర పరీక్షలు నిర్వహించిన ఆసుపత్రి సిబ్బంది తగిన సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, డాక్టర్ పూస సురేష్ కుమార్, వెయ్యి గండ్ల రమేష్, ఆసుపత్రి సిబ్బంది ప్రవీణ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుకు కృషి చేస్తా

### విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** సీఎం దృష్టికి ఉపాధ్యాయులు సమస్యలను తీసుకెళ్లి సీపీఎస్ రద్దు జరిగే విధంగా తాను కృషి చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉందన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం తమవంతుగా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వివిధ పాఠశాలలో క్యాలెండర్లు, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి, టీఎస్ యూటీఎఫ్ మరిపెడ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ ప్రభాకర్, గోవర్ధన్, కోశాధికారి శ్యామ్, మంగు, మంగీలాల్ ,ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ రామకృష్ణ, జే.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం కాజీపేట పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ బర్ల యాకూబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బైరపాక ప్రభాకర్, బీజేపీ మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, కాజీపేట పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలమల మహేందర్, తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, ఉమ్మడి వాణిజ్య మాజీ సెల్ అధ్యక్షుడు వెలగందల రవీందర్ గుప్తా, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్, బీఆర్ఎస్ నాయకులు చిలువేరు మహేష్, సదానందం, పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాల దౌర్జన్యం..!

### ఎమ్మెల్యే యశస్వినిదే పూర్తి బాధ్యత
### బీఆర్ఎస్ సర్పంచ్ మమతా రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ప్రారంభించిన శిలాఫలకాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్యాయంగా ధ్వంసం చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలోని శిలా ఫలకాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. తమ సొంత నిధులతో గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన హరిపిరాల గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ మమతా రెడ్డి. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును సైతం స్థానిక ఎంపీటీసీ వల్లపు గోపమ్మతో కలిసి ప్రారంభించారు. దీనికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కూడా ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్యే యశస్విని చివరి నిమిషంలో ప్రారంభోత్సవానికి రాలేదు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ లిసి శిలాఫలకాన్ని ప్రారంభించి వెళ్లిపోయారు. అయితే దీన్ని చూసి తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనంతరం శిలాఫలకాలను అన్యాయంగా ధ్వంసం చేశారు. ఈ ఉదంతంపై సర్పంచ్ మమతారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత ఖర్చులతో నిర్మించిన ఈ గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పేరు కూడా పెట్టాను. ఆమెను స్వయంగా ఆహ్వానించాను. అయినా ఆమె రాలేదు. దీంతో నేనే ప్రారంభిస్తే, ఇలా ఆ శిలాఫలకాన్ని కాంగ్రెస్ పార్టీ గుండాలు పగలగొట్టడం అన్యాయమని సర్పంచ్ మమతారెడ్డి అన్నారు. దీనికి ఎమ్మెల్యే యశస్వినిదే పూర్తి బాధ్యత అని, ఎమ్మెల్యే మనుషులే ఇలా చేశారని ఆరోపించారు. ఇక ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్ఐ జగదీష్ విచారణ ప్రారంభించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కార్పొరేషన్ అవరణలో నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చక్రపాణి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను తూర్పు జర్నలిస్ట్‌ల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో దివ్యాంగుల గౌరవ అధ్యక్షుడు రాజేందర్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఆడెపు సాగర్, వరంగల్ జర్నలిస్ట్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పెరుమాండ్ల మధు, జర్నలిస్టులు పూర్ణచందర్ అజయ్, రవితేజ, ఉమాశంకర్, వడిచెర్ల శ్రీనివాస్, నరేష్, అనిల్, సంతోష్, హరి, నితీష్, కూచన సంతోష్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



**వరంగల్ వాయిస్, ములుగు :** భారత ప్రభుత్వ అధికారిక కార్యక్రమమైన వికసిత్ భారత సంకల్ప యాత్ర ములుగు వెంకటాపూర్ మండలం అడవి రంగాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ అధికారులైన డిప్యూటీ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రఘువంశీ , అసిస్టెంట్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వీపీ బాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలైన ఆయుష్మాన్ భారత్, ముద్ర, ఉజ్వల, పీఎంఎస్‌వై కార్యక్రమాలపై ప్రజలకు క్షేత్రస్థాయిలో డిప్యూటీ సెక్రటరీ రఘువంశీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ వైద్యాధికారి వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాజకుమార్, సరిత డీపీఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల భవిష్యత్తు కోసమే ఆపరేషన్ స్మైల్

### భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించి బాలలకు బంగారు భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -10 కార్యక్రమం నిర్వహిస్తున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల కార్మికులుగా ఇండ్లల్లో, ఇతర ప్రాంతాల్లో వెట్టిచాకిరి చేస్తున్న పిల్లలకు విముక్తి కల్పించేందుకు ఆపరేషన్ స్మైల్ -10 కార్యక్రమం ఈ నెల 1నుంచి ప్రారంభించామని, చిన్నారులను పనికి పెట్టుకున్న యాజమాన్యాల నుంచి రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం లేదా చదువుపై ఆసక్తి ఉన్న పిల్లలకు చదువు నేర్పించేందుకు ఇతర శాఖల అధికారుల సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని, అనాథ బాలలను గుర్తించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలకు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకోసం జనవరి 1 నుంచి 31వరకు జిల్లాలో నెల రోజులపాటు ఆపరేషన్ స్మైల్ ను నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 23మంది బాధిత బాలలను రక్షించామని వెల్లడించారు. కొందరు బాల కార్మికులను ప్రోత్సహిస్తూ తక్కువ కూలీకి వస్తారనీ, పనుల్లో పెట్టుకుంటున్నారని, వారి నుంచి విముక్తి కలిగించేందుకు 1098 లేదా 100 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. అలాగే బాల్య వివాహాలను జరపవద్దని, చట్ట రీత్యా నేరమని అన్నారు. 1 ఏండ్లలోపు పిల్లలతో పని చేయించొద్దనీ, దుకాణాలు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్‌లు, పశువుల కాపర్లుగా, మెకానిక్ షాపులు, పరిశ్రమల్లో పనికి పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు.

## 2వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా రుద్రారపు రాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 2వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా రుద్రారపు రాజు (పీఏసీఎస్ డైరెక్టర్)ను గురువారం బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ నియమించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, నా ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు గురుమూర్తి శివకుమార్, పాక్స్ డైరెక్టర్ సముద్రాల రాజ్ కోటి, అశోక్, శ్రీరాముల మధు, డివిజన్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## దళిత బంధు వెంటనే అమలు చేయాలి
## వాటర్ ట్యాంక్ ఎక్కిన లబ్ధిదారులు



**వరంగల్ వాయిస్, ములుగు :** దళిత బంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని దళితులు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో వాటర్ ట్యాంక్ ఎక్కి ధర్నా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దళిత బంధు ఇస్తామని ములుగు జిల్లాలో దళితులందరికీ దళిత బంధు లబ్ధిదారుల పేర్లను తీసుకున్నారు. అప్పుడు ప్రభుత్వం ఇస్తానని అన్నది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ రావడంతో దళిత బంధు పథకం మరిచిపోయారన్నారు. అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని, వాటర్ ట్యాంక్ ఎక్కి దళితుల బంధం లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. వెంటనే ములుగు జిల్లా కలెక్టర్ హామీయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు ఉన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు నోటిఫికేషన్




**వరంగల్ వాయిస్, కాటారం:** మండలంలోని గంగారం గ్రామ పంచాయతీలో ఉన్న మోడల్ స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల అయిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి మధు గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి లో 100 సీట్లకు గాను, 7, 8,9,10 వ తరగతిలలో మిగిలిన సీట్లకు గాను ఆన్ లైన్ ద్వారా ఈనెల 12 నుంచి ఫిబ్రవరి 22వ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు రు.125, మిగతావారు 200 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 7న పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని విద్యార్థులు అందరూ ఫిబ్రవరి 22లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపాల్ మధు కోరారు.

## యావత్ సమాజం మోదీకి మద్దతునివ్వాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయాలు, పుణ్యక్షేత్రాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలనే ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హనుమాన్ నగర్ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బీజేపీ నాయకులు స్వచ్ఛ తీర్థ కార్యక్రమం నిర్వహించారు. ఆలయా పరిసరాల్ని ఊడ్చి తన చేతులతో చెత్తను ఎత్తివేశారు. నీటితో ఆలయ పరిసరాలను కడిగారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, కొండి జితేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, డివిజన్ అధ్యక్షులు కురిమిండ్ల సదానందం, శనిగరపు విజయ్, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావుపద్మ మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్య లో నూతనంగా నిర్మించిన రామమందిరంలో భగవాన్ శ్రీరాముడి ప్రాణప్రతిష్ట జరుగుతుందన్నారు. 500 ఏళ్ల హిందువుల ఆకాంక్ష నేరవెరబోతోందని తెలిపారు. ఈ మహా ఘట్టం కోసం ప్రపంచంలోని కోట్లమంది హిందువులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవ సందర్భంగా సంక్రాంతి నుంచి ఈ నెల 22వరకు మన పరిసరాల్లోని ప్రతి ఆలయాన్ని శుభ్రంగా ఉంచాలనే స్వచ్ఛ అభియాన్ కార్యక్రమానికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారన్నారు. ఈ మేరకు గురువారం హనుమాన్ నగర్ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు. మీ ప్రాంతాల్లో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పుణ్యక్షేత్రాలను శుభ్రం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కఠోరమైన ఉపవాస దీక్ష చేస్తున్న మోదీకి యావత్ సమాజం మద్దతునివ్వాలని కోరారు. యావత్ దేశమే కాదు ప్రపంచంలోని హిందువులందరూ ప్రత్యక్షంగా పరోక్షంగా లైవ్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రతిఒక్కరూ మన ఇళ్లను, ప్రతి దేవాలయన్ని అలంకరించడంతో పాటు ఇంట్లో, దేవాలయాల్లో దీపాలను వెలిగించాలని, కులమతాలకు, వర్గాలకు అతీతంగా ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సస్య రక్షణ చర్యలతో అధిక దిగుబడి



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** క్షేత్ర సందర్శన లో భాగంగా చింత నెక్కొండ, రావూరు గ్రామాలు, పర్వతగిరి మండలంలో వరి, మొక్కజొన్న క్షేత్రాలను వ్యవసాయ అధికారులు గురువారం సందర్శించారు. ఈ క్షేత్ర సందర్శనకు వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం కన్సల్టెంట్ పి.సారంగం, వ్యవసాయ అధికారి సీహెచ్ కృష్ణ రెడ్డి, మండల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రైతులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వరిలో కాండం తులుచు పురుగు నివారణ: వరిలో కాండం తెలుచు పురుగు ఉధృతి తీసుకోవడానికి ఎకరాకు 8లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలన్నారు. ఈ లింగాకర్షణ బుట్టలలో25-30 మొగరెక్కల పురుగులు వారానికి గమనించినచో నష్టపరిచే స్థాయిగా పరిగణించాలని, 20నుంచి 25 రోజుల దశలో క్లోరంట్రానిలీ ప్రోల్ 4జి గుళికలు -4కిలోలు లేదా కార్టాఫ్ హైడ్రాక్లోరైడ్ ఫోర్ జి గుళికలు-8 కిలోలు ఎకరాకు సమానంగా ఇసుకలో కలుపుకొని పల్చగా నీరు ఉంచుకొని కలిసే విధంగా పిలక దశలో చల్లుకోవాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు మొదటి దశలో వేపనూనె 5 మి.లీ లేదా ఇమామ్యాక్టిన్ బెంజోయేట్(ప్రోక్లేమ్) 0.4 గ్రా.లేదా స్పైనోసాడ్(ట్రేసర్) 0.3మి.లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ (కోరాజెన్)0.3 మి.లీ. ఒక లీటరు నీటి చొప్పున కలుపుకొని మొగిలోపల, సుడిలో పడే విధంగా పిచికారి చేసి పురుగును అరికట్టాలన్నారు. విషపు ఎరను తయారు చేసుకొని సుడిలో వేసుకోవాలని తెలిపారు. అంటే ఎకరానికి 10 కిలోల తౌడు, 2కిలోల బెల్లం తీసుకొని, బెల్లమును 2-3 లీటర్ల నీటిలో కరిగించి, తరువాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24గంటలు పులియనిచ్చి అరగంట ముందు ఈ మిశ్రమానికి 100 గ్రాముల థయోడికార్బ్ (లార్విన్) కలిపి మొక్క సుడిలో వేస్తే సమర్ధవంతంగా కత్తెర పురుగును అరికట్టవచ్చని తెలిపారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షిని కలిసిన డాక్టర్ రామకృష్ణ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపా దాస్ మున్షి ని వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ లోక్ సభలో పార్లమెంట్ సభ్యురాలుగా ఎన్నికై 2012 నుంచి 2014 వరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా పనిచేశారని, అదే విధంగా దీపా దాస్ మున్షిని 2023 డిసెంబర్ 23న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇంచార్జిగా నియమించారని తెలిపారు. అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రానికి దీపా దాస్ మున్షిని ఇంచార్జిగా నియమించడం చాలా సంతోషకరమని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రామకృష్ణ రాజకీయాలు, రానున్న పార్లమెంట్ ఎన్నికల గురించి చర్చించారు. తనకు అవకాశం కల్పిస్తే వరంగల్ ఎంపీ బరిలో ఉంటానని, అదేవిధంగా వరంగల్ నగర ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చేస్తానని ఈ సందర్భంగా దీపా దాస్ మున్షికి రామకృష్ణ తెలిపారు.



### న్యాయవాదులతో మాటామంతీ..

అదాలత్ వరంగల్ కోర్టులోని న్యాయవాదులను డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కొన్ని ముఖ్యమైన విషయాల గురించి రామకృష్ణ వారితో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, మీ అందరి సహకారం ఉన్నందువల్లనే ప్రజలకు మంచి జరిగిందని, అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికలకు కూడా మీ వంతు సహాయ సహకారాలు ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నుంచివరంగల్ ఎంపీ బరిలో తాను ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. న్యాయవాదులు అందరూ కూడా కాంగ్రెస్ పార్టీక గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

# సేవే ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ ప్రధాన కర్తవ్యం

## అసోసియేషన్ అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, పరకాల :** హనుమకొండ జిల్లా దామెర మండలం లాదెళ్ల గ్రామం లో ఎన్ఆర్ఐ వాసవీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ దివాకర్ జంధ్యం యూఎస్ఏ సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను గురువారం రెడ్ క్రాస్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనంలో నిర్వహించారు. ఈ క్యాంప్ లో ఉచితంగా రొమ్ము, గర్భసంచి, నోటి, క్యాన్సర్ వైద్య పరీక్షలు, బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జడ్పీ ప్రైమరీ స్కూళ్లలో హైస్కూల్ విద్యార్థులకు ల్యాప్‌టాప్, ఒక తరగతి గదికి ఆరు పాఠశాల బెంచీలను, లైబ్రరీ పుస్తకాలను, డెంటల్ కిట్స్ ను పుస్తక మిత్ర ప్రోగ్రాంలో భాగంగా అందించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సేవ లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో ప్రధానంగా ప్రజలు ఆరోగ్య సమస్యలతో భాధ పడుతున్నారని, వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివాకర్ జంధ్యం వారి ఆధ్వర్యంలో భవిష్యత్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రతి నెలలో రెండు సార్లు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, సేవలు అందిస్తున్నామని అన్నారు. ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ వారి సేవలు అభినందనీయమని అన్నారు. త్వరలోనే దామెర ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రజినీ, సర్పంచ్ శ్రవణ్య, ఉప సర్పంచ్ కీర్తి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, హింగే శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రమేష్, మహిపాల్ రెడ్డి, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దివంగత నందమూరి తారాక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షుడు ఈగ మల్లేశం పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ ఎన్టీఆర్ నిరంతరం పేద ప్రజల కొరకు, అట్టడుగునున్న ప్రజానీకం కోసం, తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహా వ్యక్తి అని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని నమ్మి అట్టడుగు ప్రజానికం మనుగడ తోటి ప్రజాస్వామ్య బద్దంగా, రాజ్యాంగ బద్దంగా మీకు రావాలసిన వాటా, ఉద్యోగాలు గానీ, ఆర్థిక వనరులు గానీ, చేతి వృత్తులు గానీ, వైద్య, విద్య రంగాలలో గానీ, రైతు సంక్షేమం గానీ మీరు అన్ని రంగాలలో ఎదిగినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని చాలా సందర్భాలలో ఎన్.టి. రామారావు మాట్లాడిన తీరు ఇప్పటికీ మరిచిపోలేనిదన్నారు. ఎన్ని సంవత్సరాలైన తెలుగు వాడి గుండెలో ఉండే మహోన్నత వ్యక్తి ఎన్.టీ రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పీఏసీఎస్ చైర్మన్ కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆరె సుదర్శన్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భూషబోయిన సంపత్ యాదవ్, సీనియర్ రాజకీయ నాయకులు కరిమిల్ల సంపత్ రావు, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ పోనుగోటి రామారావు, అన్నమనేని దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, కరీంనగర్ :** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఎస్ డీసీ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సామల పంచాక్షరి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో పద్మశాలి ఉద్యోగులు చాలా మంది ఉన్నారని, పద్మశాలీలు ఐక్యతతో, సమిష్టితో అన్ని రంగాలలో విజయం సాధించిలని ఆశించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం కూడా ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని కోరారు. అలాగే పద్మశాలి ఉద్యోగులందరూ ఒకరికొకరు సమన్వయ పరచుకుంటూ ఐకమత్యంతో ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ ఉప అధ్యక్షుడు, ఎస్ డీసీ బొద్దుల గంగయ్య, అథితులుగా డీఆర్ డీఓ నక్క శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏడీ హ్యాడ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ మిట్టకొల సాగర్, టీపీయూఎస్ కరీంనగర్ కార్యవర్గం నుంచి టీపీయూఎస్ కరీంనగర్ అధ్యక్షుడు, ఎల్లారెడ్డి పేట ఎంపీడీఓ బింగి చిరంజీవి, ప్రధాన కార్యదర్శి, చందుర్తి తహసీల్దార్ చింతం శ్రీనివాస్, కోశాధికారి పచ్చునురి శ్రీనివాస్, అడేపు రాజేంద్ర ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు వంగ రవి, ఉప అధ్యక్షులు గుడ్ల అమిత శ్రీ , ఆర్గనైజింగ్ సెక్రటరీ, పచునురి నవీన్, ఈ సీ మెంబర్ వెల్డండి సాయి కృష్ణ, గుంటుకు వెంకటరమణ, దుస అరవింద్, అరుణ, సబిత తదితరులు హాజరయ్యారు.

# మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం

## కలెక్టర్ భవిష్ మిశ్రా, ఎమ్మెల్యే జీఎస్సాఆర్



**వరంగల్ వాయిస్,రేగొండ :** మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారు బుగులోనీ వెంకటేశ్వర స్వామి గుట్టల సమీపాన జరిగే మినీ మేడారం సమ్మక్క సారక్క జాతరను గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా కలెక్టర్ భవిష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్తన్న అధికారులతో కలిసి సమ్మక్క సారక్కలను దర్శించుకున్నారు. అనంతరం మినీ మేడారం సమ్మక్క సారక్క జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు కల్పించేలా అధికారులు కృషి చేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, భక్తులకు కావలసిన సౌకర్యాల పట్ల అధికారులు ఆర్ డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, ఫారెస్ట్ అధికారులతో మాట్లాడుతూ జాతరలోపు కావలసిన సౌకర్యాలకు ఎస్టిమేట్లు వేసి అందజేయాలని కలెక్టర్ వారికి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జాతరకు కావలసిన మెరుగైన సౌకర్యాల కల్పనపై కలెక్టర్ కు తిరుమలగిరి గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ చైర్మన్, భక్తుల సౌకర్యం కోసం కావలసిన రహదారుల మరమ్మత్తు, లైటింగ్ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం, భక్తులు డ్రెస్ లు మార్చుకునేలా బాత్రూంలు వంటివి కల్పించాలని ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్ కు వినతి పత్రాలను అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే గండ్ర సత్తన్న, కలెక్టర్ భవిష్ మిశ్రా, స్థానిక సర్పంచ్ కట్ల రాణి మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ గంట గోపాల్, ఆలయ చైర్మన్ పర్శ శ్రీనివాస్ కొబ్బరికాయలను కొట్టి నూతన బోర్లను వేయుటకు శంకుస్థాపనలు చేశారు. మండల స్పెషల్ అధికారి సామెల్ నాయక్, తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో గొడిశెల సురేందర్ గౌడ్, ఎంపీఓ గడ్డం రాంప్రసాద్ రావు, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ నిర్మల దేవి, పీఆర్ ఈఈ దిలీప్, పీఆర్ ఏఈ సతీష్ బాబు, ట్రాన్స్ కో ఏఈ కనకయ్య, ఫారెస్ట్ రేంజ్ అధికారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి మమత, స్థానిక సర్పంచ్ కట్ల రాణి మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, ఎంపీటీసీ గంట గోపాల్, దుగ్యాల సునీత రాజేశ్వరరావు, జాతర చైర్మన్ పర్శ శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీసభ్యులు గాజర్ల అశోక్, తిరుమలగిరి గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, గంగుల రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు పట్టం శంకర్, చిగురు మామిడి కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి పత్తి తిరుపతి, ఓబిసి మండల నాయకులు పోనుగోటి వీరబ్రహ్మాం, సందెల మధుకర్, జోరు సుదర్శన్, అమ్ముల సదానందం శ్రీరామ్ రాజు, జాతర మాజీ చైర్మన్ కడారి జనార్ధన్ పలు గ్రామాలనాయకులు, కాంగ్రెస్ అభిమానులు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మండల స్థాయి రివ్యూ మీటింగ్ లో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నాయకులందరి సమిష్టి కృషితో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశామని, పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రధాన సమస్యలను గుర్తించి తమకు తెలియజేయాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా పని చేయాలన్నారు. ఈ ఒక్కరు కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా, లబ్ధిదారులందరకు ప్రజాపాలనలో దరఖాస్తు చేస్తున్న ప్రతి అర్హునికి ఆరు గ్యారెంటీలు అందేలా ప్రతి కార్యకర్త ఒక వాలెంటరిలా పనిచేయాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి, గ్రామాలను అభివృద్ధి పదంలో ముందు ఉంచాలన్నారు.

## నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఐటీడీఏ ఏటూరు నాగారం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నా వికాస భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవన నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వికాస భవనంలో దివ్యాంగ విద్యార్థుల కోసం ఒకే చోట వసతి, విద్య అందించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, అదే ఆవరణలో 10గుంటల స్థలాన్ని పోలీస్ భరోసా కేంద్రానికి కేటాయించాలని సంబంధిత ఎమ్మార్వో ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, ఐటీడీఏ డీఈ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈవీ శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు




**వరంగల్ వాయిస్ , సుబేదారి :** రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు, 55వ పుట్టిన రోజు వేడుకలు గురువారం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించి రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, పాలకవర్గసభ్యులు పుష్పగుచ్చం అందచేసి, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి రక్త దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, టీజీఓ నేతలు జగన్మోహన్ రావు, డాక్టర్.ప్రవీణ్, ఈగ వెంకటేశ్వర్లు, టీఎన్జీఓ నేతలు హరినాథ్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, భూపాలపెల్లి రెడ్ క్రాస్ బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, వరంగల్ రెడ్ క్రాస్ జిల్లా పాలకవర్గ సభ్యులు నాడెం శాంతి కుమార్, కల్లపెల్లి సురేష్, శానబోయిన రాజ్ కుమార్, సుదర్శన్ గౌడ్, షైన్ విద్యాసంస్థల యండి కుమార్ యాదవ్, రెడ్ క్రాస్ జీవితకాల సభ్యులు ధర్మ శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్, కౌటిల్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, రాంరెడ్డి, రజనీకాంత్, నేహాల్, రాజు, కిరణ్, రెడ్ క్రాస్ సిబ్బంది, అధికసంఖ్యలో స్నేహితులు పాల్గొని సన్మానించారు.

వరంగల్ వాయిస్
సినిమా
గురువారం 18, జనవరి 2024
7



# భయపెట్టేందుకు 'వేదిక' సిద్ధం..

కథానాయిక వేదిక ప్రధాన పాత్ర పోషిస్తున్న 'ఫియర్' చిత్రం హైదరాబాద్‌లో ప్రారంభం అయ్యింది. ఈ సినిమాకి హరిత గోగినేని దర్శకత్వం చేస్తుండగా,దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఒక సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఉంటుందని దర్శకురాలు హరిత గోగినేని చెపుతున్నారు. ఇందులో అరవింద్ కృష్ణ ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రారంభోత్స వానికి సీనియర్ నటుడు మురళీ మోహన్, దర్శకుడు కరుణాకరన్ ముఖ్య అతిధులుగా వచ్చి టీముకి తమ అభినందనాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తేజ కాకుమాను, బిగ్ బాస్ ఫెమ్ సోహైల్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సినిమా షూటింగ్ గురించి ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాను అని కథానాయకురాలు వేదిక చెప్పింది. ఎందుకంటే ఇలాంటి ఒక సస్పెన్స్, థ్రిల్లర్ చిత్రం చెయ్యడం తనకి ఇదే మొదటిసారి అని చెప్పింది. ఆమె పాత్రలో ఎన్నో వైవిధ్యాలు వుంటాయని, అలాగే తన నటనని కనపరిచే చిత్రం ఇది అవుతుందని చెప్పింది. ఇంతకు ముందు తెలుగులో 'కాంచన', 'రూలర్' సినిమాల్లో నటించాను, అలాగే ఓ వెబ్ సిరీస్ చేశాను కానీ సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదు. ఇప్పుడు దర్శకురాలు హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్ట్ రెడీ చేసి ఈ కథ నాకు చెప్పినప్పుడు నేను బాగా ఇంప్రెస్ అయ్యాను. 'స్టోరీ, క్యారెక్టర్స్ డిజైన్ లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారు. కొత్త డైరెక్టర్ అని నాకు అనిపించలేదు. అవార్డ్ విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియన్స్ తో ఈ 'ఫియర్' సినిమా చేస్తున్నాం. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాం', అని చెప్పింది వేదిక.

# శేఖర్ కమ్ముల కొత్త సినిమా



చాలామంది దర్శకులు అగ్ర నటులతో పనిచేస్తూ, పెద్ద బ్జడెట్ సినిమాలు తీస్తూ పేరు తెచ్చుకుంటారు, కానీ చిన్న బడ్జెట్‌తో సృజనాత్మకమైన సినిమాలు తీసి అగ్ర దర్శకులతో సమానంగా పేరు తెచ్చుకున్న దర్శకుడు ఎవరైనా వున్నారు అంటే, అది ఒక్క శేఖర్ కమ్ముల మాత్రమే. అతను తీసిన ప్రతి సినిమాలోనో ఒక మంచి సందేశం ఉంటుంది, వినోదం ఉంటుంది, అలాగే తెలుగుదనం ఉంటుంది. తాను రాసుకున్న కథలకి వెండితెర మీద ఒక రూపం కల్పించి, ప్రేక్షకుల మదిలో కలకాలం ఉండేట్టు చిత్రాలు తీయగల దిట్ట శేఖర్ కమ్ముల. శేఖర్ కమ్ముల ఇప్పుడు తమిళ నటుడు ధనుష్‌తో సినిమా చేస్తున్నారు.తెలుగు అగ్ర నటుల్లో ఒకరైన నాగార్జున ఈ సినిమాలో ఒక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈమధ్యనే 'యానిమల్' లో నటించి, సంచలనం సృష్టించి నేషనల్ క్రష్ గా పేరుగాంచిన రష్మిక మందన్న ఇందులో కథానాయిక. ఈ సినిమా ఒక్క తెలుగులోనే కాకుండా, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది. ఇది దర్శకుడు శేఖర్ కమ్ముల కెరీర్ లో ఒక మైలురాయిగా నిలబడే సినిమా. ఇంతకు ముందు నిర్మాత సునీల్ నారంగ్ తో 'లవ్ స్టోరీ' సినిమా చేశారు. ఇప్పుడు తెలుగు దర్శకులతో సినిమాలు చేయడానికి ధనుష్ ఆసక్తి చూపిస్తున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో 'సార్' చేశారు. అది ఆయనకు తొలి తెలుగు సినిమా. నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఇంకో సినిమా అంగీకరించారు. రెగ్యులర్ షూటింగ్ కూడా స్టార్ట్ చేశారు. ధనుష్ మీద కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించారు.




# విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. విశ్వక్ సేన్ 11 గా వస్తోన్న ఈ చిత్రానికి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇటీవలే సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. విశ్వక్ సేన్ ఊరమాస్ అవతార్‌లో చేతిలో పందెం కోడి పట్టుకుని కనిపిస్తున్న కొత్త లుక్ విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఈ మూవీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి. షూటింగ్ మొత్తం ఈ నెల చివరి నాటికి పూర్తి కానుంది. షూట్ పూర్తవగానే విశ్వక్‌సేన్ ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టనున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్‌ను నెక్ట్స్ లెవల్‌లో చూపించబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్, లుక్స్ చెబుతున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ సింగిల్ సుట్టంలా సూసి పోకలా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.






# విడుదలకు ముందే

ఓటీటీ రైట్స్, శాటిలైట్ రైట్స్ కోసం పోటీ మొదలయిపోతోంది. ఇప్పటికీ ఎన్నో సినిమాల విషయంలో అదే జరిగింది. ఇప్పుడు ఆ లిస్ట్‌లోకి 'దేవర' కూడా యాడ్ అయ్యింది. ఎన్‌టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో మూవీ అని తెలియగానే ప్రేక్షకుల్లో విపరీతంగా ఆసక్తి పెరిగిపోయింది. ఇక ఇందులో ఎన్‌టీఆర్ లుక్‌తో పాటు టైటిల్ రివీల్ చేయగానే ఫ్యాన్స్ అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. అప్పటినుండే ఈ మూవీ ఓటీటీ రైట్స్ కోసం సంస్థలు పోటీపడ్డాయి. ÷నైల్‌గా 'దేవర' ఓటీటీ రైట్స్‌ను రికార్డ్ ప్రైజ్‌తో నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుందని సమాచారం. కొరటాల శివ, ఎన్‌టీఆర్ కాంబినేషన్‌లో ఇప్పటికే 'జనతా గ్యారేజ్' సినిమా వచ్చి బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఒక మంచి మెసేజ్ ఓరియెంటెడ్ కథకు కమర్షియల్ ఎలిమెంట్స్‌ను జోడించి హిట్ కొట్టడం కొరటాల శివ స్టైల్. అలాంటి ఈసారి ఎన్‌టీఆర్‌తో 'దేవర' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ మూవీ ఫస్ట్ లుక్ విడుదలయినప్పటి నుండి కొరటాల ముందు సినిమాల్లో లేని డిఫరెంట్ ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయని ప్రేక్షకులు బలంగా నమ్మడం మొదలుపెట్టారు. పైగా ఇందులో వైలెన్స్ కూడా బాగానే ఉంటుందని దర్శకుడు చెప్పుకొచ్చాడు. దానికి తగినట్టుగానే తాజాగా విడుదలయిన 'దేవర' గ్లింప్స్ కూడా పూర్తి యాక్షన్‌తో ఉంది.

# అయోధ్యలో మరో కీలక ఘట్టం

**గర్భాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ట**

**శాస్త్రోక్తంగా జలాభిషేకాల నిర్వహణ**



**వరంగల్ వాయిస్, అయోధ్య :** ఈ నెల 22న జరగనున్న రామ్‌లల్లా 'ప్రాణప్రతిష్ఠాపన' కార్యక్రమానికి ముందు గురువారం కీలక ఘట్టం చోటుచేసుకుంది. సుమారు 550 ఏళ్ల తర్వాత అయోధ్య రామాలయం గర్భగుడిలో 'రామ్ లల్లా' విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేద మంత్రోచ్చారణ, జై శ్రీరామ్ నినాదాల మధ్య ఈ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. మైసూరుకు చెందిన శిల్పకళాకారుడు అరుణ్ యోగిరాజ్ చెక్కిన 51 ఇంచుల 'రామ్ లల్లా' విగ్రహాన్ని వేకువ జామున ఆలయంలోకి తీసుకొచ్చారు. ట్రక్కు ద్వారా తరలించిన ఈ విగ్రహాన్ని క్రేన్ సాయంతో గర్భగుడిలోకి చేర్చారు. కాగా శ్రీరాముడి ప్రాణ ప్రతిష్టకు సంబంధించిన ఏడు రోజుల వైదిక ఆచారాలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. రామ్ లల్లా విగ్రహాన్ని తీసుకురావడానికి ముందే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముడి ప్రాణ ప్రతిష్టలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం ఉదయం ఔసదాధివస్, కేశరాధివస్, ఘృతాధివాసం, సాయంత్రం ధాన్యాధివస్మృతి కార్యక్రమాలు జరుగనున్నాయి. శనివారం ఉదయం శర్కరాధివస్, ఫలాధివస్త్రాలు, సాయంత్రం పుష్పాధివాసం నిర్వహిస్తారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చివరి రోజైన ఆదివారం సంప్రోక్షణకు ఒకరోజు ముందు ఉదయం మధ్యాధివాసుల క్రతువు, సాయంత్రం శయ్యాధివాసం జరుగుతాయి. ఇదిలావుంటే అయోధ్యలోని రామ మందిరం ప్రారంభోత్సవం కోసం యావత్తు భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పల్లె నుంచి పట్టణం వరకు అందరి దృష్టి రామాలయం ప్రారంభోత్సవం వీరిదనే ఉంది. పవిత్ర దినం జనవరి 22న మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల వీరీదుగా రామ మందిరం ప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లోని క్లాక్ టవర్‌పై లేజర్ ల్కెట్ ద్వారా శ్రీరాముడి చిత్రాలను ప్రదర్శించారు. డెహ్రాడూన్‌లో రద్దీగా ప్రదేశంలో ఏర్పాటు చేసిన ఈ లేజర్ షో చూపరులను ఆకట్టుకుంది. శ్రీరాముడి చిత్రాలు మాత్రమే కాకుండా, శ్రీరాముడు సీతమ్మ తల్లితో ఉన్న చిత్రాలు, ఆంజనేయస్వామితో ఉన్న చిత్రాలను క్లాక్ టవర్‌పై ప్రదర్శించారు. ఇందుకు సంబంధించిన 47 సెకన్ల వీడియోను ఏఎన్ఐ తన సోషల్ వీరిడియా ఖాతా ఎక్స్‌లో పోస్ట్ చేయగా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటుంది.

# రేపటినుంచి టెక్నోజియాన్-2024

**19 నుంచి 21 వరకు నిర్వహణ**

**నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుది**

**వరంగల్ వాయిస్, కాజీపేట :** ఎన్ఐటీ వరంగల్ ప్రతిష్టాత్మక వార్షిక టెక్నికల్ ఫెస్ట్, టెక్నోజియాన్-2024 ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహించనున్నట్లు నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుది తెలిపారు. గురువారం నిట్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2006లో స్థాపించిన టెక్నోజియాన్ యువతకు సాంకేతిక అభివృద్ధిని అందించడంలో ముందంజలో ఉందన్నారు. ఈ ఫెస్ట్‌లో వివిధ ప్రాంతాల నుంచి ఇంజనీరింగ్ విద్యార్థుల వినూత్న ఆలోచనలు సేకరించడానికి, వారి సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించడానికి అనేక టాప్ క్లాస్ ఈవెంట్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఏడు టెక్నోజియాన్ థీమ్ అన్వేషణ, సృజనాత్మకత, సాంకేతిక పరివర్తన యొక్క భావన అన్నారు. టెక్నోజియన్ ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ శ్రీనివాసన్ సుందరరాజన్ హాజరు కానున్నారన్నారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌కు చెందిన బ్రహ్మోస్, అగ్ని, పృథ్వీ, ఆకాష్, నాగ్, త్రిశూల్ వంటి ప్రతిష్టాత్మక క్షిపణుల రూపకల్పన, ఉత్పత్తి , అభివృద్ధి యొక్క అన్ని దశలలో పనిచేసిన ప్రఖ్యాత ఏరోస్పేస్, మిస్సైల్ సైంటిస్ట్ శ్రీనివాసన్ సుందరరాజన్ అన్నారు. అదేవిధంగా రెడ్ బస్ సీఈఓ ప్రకాష్ సంగం, ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ టీఎన్. సురేష్ కుమార్, వంశీ కూరపాటి వంటి వివిధ ముఖ్య వక్తలు విద్యార్థులకు వినూత్న నైపుణ్యాలపై సాంకేతిక అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా జహాజ్, ఆర్ సీ బగ్గీ, హెూవర్ మానియా, వర్చువల్ రియాల్టీ, డీబగ్గింగ్ మానియా మొదలైన స్పాట్‌లైట్ ఈవెంట్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 40 టెక్నికల్ ఈవెంట్‌లను నిర్వహించాలని ప్లాన్ చేశామన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన స్పర్ధక్ బృందం వారిచే వాహన ప్రదర్శనను నిర్వహించనున్నారు. వివిధ సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని, ఈ టెక్నోజియాన్‌లో పాఠశాల విద్యార్థులు తమ నమూనాలు, ఆలోచనలను కూడా ప్రదర్శిస్తున్నారని ఆయన తెలిపారు.

# మేడారంలో మొక్కులు చెల్లించుకున్న మీసాల ప్రకాశ్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా కొండా సురేఖ మరో మారు విజయం సాధించడంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటూ టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ మేడారం సమ్మక్క-సారలమ్మలకు మొక్కుకున్నారు. రాష్ట్రంలో దొరల పాలన అంతం కావాలని వేడుకున్నారు. అదే విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనూ అనేక నిర్బంధాలకు గురి చేసిన స్థానిక ఎమ్మెల్యే ఓటమి పాలు కావాలంటూ అమ్మలను వేడుకున్నారు. అనుకున్నట్లుగానే కొండా సురేఖ శాసన సభ్యురాలిగా గెలిచి క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో గురువారం మీసాల ప్రకాశ్ తన అనుచరులతో కలిసి సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. అమ్మలకు ముడుపులు అప్పగించి రాష్ట్రంలో ప్రజలు సుఖ శాంతులతో జీవించేలా ఆశీర్వదించాలని వేడుకున్నారు. జాతరకు మరో నెల రోజుల గడువు ఉన్నప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో గద్దెల ప్రాంతమంతా జన సంద్రంగా మారింది.

# మీరే నా బలం, బలగం

**ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మీరే నా బలం, బలగం అంటూ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బూత్ స్థాయి సమీక్ష సమావేశాలను గురువారం నుంచి ప్రారంభించారు. తొలుత 18 వ డివిజన్ 141 వ బూత్ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. పార్టీ నిర్మాణం, కార్యక్రమాలపై కార్యకర్తల అభిప్రాయాలను తీసుకున్నారు. ప్రతీ కార్యకర్త అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి బాదించినా తిరిగి పుంజుకునేందుకు మనమంతా కృషి చేయాలన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ బలోపేతానికి ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ పార్టీ నిర్మాణంతో పాటు ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ పోషిస్తుందన్నారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. నియోజకవర్గంలో సమయాన్ని బట్టి రోజుకు మూడు లేదా నాలుగు బూత్ లలో సమీక్షలు ఉంటాయన్నారు. పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

# అట్రాసిటీ బాధితులకు పరిహారం చెల్లించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు జాప్యం లేకుండా పరిహారం చెల్లించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్డ్ క్యాస్ట్స్ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కేసులు, వాటి పురోగతి, రెవెన్యూ అంశాలపై, సమస్యలపై సమీక్షించారు. గత సమావేశంలో లేవనెత్తిన అంశాలు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన అంశాలపై సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులు వస్తే ఎలాంటి చర్యలు చేపట్టారనే వివరాలను వచ్చే సమావేశంలో తెలియజేయాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల 30వ తేదీన గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 2018 నుంచి ఇప్పటి వరకు 27 కేసులు విచారణలో ఉన్నాయన్నారు. పెండింగ్ ట్రయల్ కేసులు 2010 నుంచి ఇప్పటి వరకు 183 కేసులు ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు రూ.10,45,000 పరిహారం అందించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వివిధ ఫిర్యాదులపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ.భారీ, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలె, హనుమకొండ ఆర్డీఓ రమేష్, కాసీపేట ఏసీపీ డేవిడ్ రాజ్, మామూనూరు ఏసీపీ సతీష్ బాబు, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఈవీ.శ్రీనివాస రావు, డాక్టర్ పల్లెపాడు దామోదర్, చుంచు రాజేందర్, నునావత్ జవహర్ లాల్, సింగారపు రవి ప్రసాద్, రడపాక పరంజ్యోతి, ఎస్సీ వెల్ఫేర్ డీడీ నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీ లత, హనుమకొండ, సుబేదారి, కేయూ ఇన్స్పెక్టర్లు కరుణాకర్ రావు , షూకూర్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** సమాచార హక్కు చట్టం ద్వారా జవాబుదారీ తనం అలవడుతుందని సమాచార హక్కు వికాస సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాధుల పూర్ణ చందర్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు గురువారం పూర్ణ చందర్ అధ్యక్షతన ఉర్సు కుమ్మరి సంఘంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు వినతి పత్రాలు ఇచ్చి ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పూజారి హరిప్రసాద్, ఎండి.పాషా, గుటోజు వేణు, చెట్టి రమేశ్, తౌరం రమేశ్ నూతనంగా ఐడీ కార్డులను పొందారు. ఈ కార్యక్రమంలో చెట్టి రవి, ఉడత రాజు, చేరాల మనోహర్, అల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com